# నగరపాలక సంస్థ : : రాజమండ్రి

ఆర్.ఓ.సి.నెం. 12285 / 2002 - ఎ1

తేది. 08-06-2010

## టెండరు-కమ్-వేలం ప్రకటన

రాజమండ్రి నగరపాలక సంస్థ ఆధీనములోని రాజమండ్రి నగరంలో వ్యాపార కేంద్రములుగా వున్న 15 షాపింగు కాంప్లెక్సుల నందలి ఖాళీగా ఉన్న 127 షాపు రూములు స్వాధీనం చేయబడిన తేదీ నుండి లేదా నగరపాలక సంస్థ నిర్ణయించిన తేదీ లగాయితూ 5 సంవత్సరముల కాలం నెలసరి అద్దె చెల్లించు ప్రాతిపదికపై అనుభవించు గుత్త హక్కుకు గుడ్‌విల్ మొత్తమునకు టెండరు-కమ్-బహిరంగ వేలం నగరపాలక సంస్థ కార్యాలయము నందు రెవిన్యూ విభాగములో ది.30-06-2010వ తేదీన నిర్వహించబడును. ఖాళీగా ఉన్న షాపు రూముల వివరములు నగరపాలక సంస్థ కార్యాలయములో నోటీసు బోర్డు నందు కలవు. ఇతర వివరములు రెవిన్యూ విభాగము నందు తెలుసుకొనవచ్చును.

సీలు టెండర్లు ది.29-06-2010వ తేదీ సాయంత్రం గం॥4.00ల వరకు స్వీకరించబడి మరుసటి రోజు అనగా ది.30-06-2010వ తేదీ ఉదయం గం॥11.00ల నుండి టెండర్లు తెరువకుండగనే వేలం నిర్వహించబడును. టెండరు వేయుటకు ఆసక్తి గలవారు ధరావత్తు సొమ్ము, కమీషనరు, నగరపాలక సంస్థ, రాజమండ్రి వారి పేరున డిమాండు డ్రాఫ్టు మరియు సాల్వెన్సీ లేదా బ్యాంకు గ్యారంటీ ఒక సంవత్సరమునకు తగ్గకుండా తీసుకొని ఆఫీసులో టెండరు దాఖలు చేయవలెను. చెక్కులు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు కొరకు రూ.100/-లు ది.28-06-2010వ తేదీ లోగా నగరపాలక సంస్థ ట్రెజరీలో నగదుగా చెల్లించి పై తెలిపిన ధరావత్తుకు డిమాండ్ డ్రాఫ్ట్ మరియు సాల్వెన్సీ ఆఫీసుకు అందజేసి పొందవచ్చును. ఒక్కొక్క షాపునకు విడివిడిగా టెండర్లు దాఖలు చేయవలెను. వేలం కమీషనరు గారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును.

నేరుగా వేలంలో పాల్గొను వారు ఒక్కొక్క షాపుకు ధరావత్తుకు డిమాండు డ్రాఫ్ట్ మరియు సాల్వెన్సీ లేదా బ్యాంకు గ్యారంటీ దాఖలు చేయవలెను. టెండరు-కమ్-ఆక్షన్‌లో ఖాయపరచిన గుడ్‌విల్‌తో పాటు 6 నెలల అద్దె అడ్వాన్సుగా మరియు సెక్యూరిటీ డిపాజిట్టు రూ. 10,000/-లు పాట ఖాయపరచిన 7 దినములలోగా చెల్లించిన తదుపరి షాపు అప్పగించబడును. లీజు కాలం మొదటి విడతగా 5 సంవత్సరములు, తదుపరి 3 సంవత్సరములకు కౌన్సిలు వారి ఆమోదమునకు లోబడి 33-1/3 శాతం అద్దె హెచ్చింపు నిబంధనపై పొడిగించబడును. టెండరు కాని వేలం కాని ఖాయపరచుటకు లేదా తిరస్కరించుటకు కమీషనరు గారికి పూర్తి అధికారం కలదు.

మరియు షాపింగు కాంప్లెక్సుల్లో షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలు మరియు వికలాంగులకు కోటా ప్రకారం కేటాయించిన షాపులకు ది.30-06-2010వ తేదీ సాయంత్రం గం॥4.00లకు కౌన్సిలింగు జరిపి షాపులు కేటాయించబడును. ఆసక్తిగల వారు ది.29-06-2010వ తేదీ సాయంత్రంగం॥4.00లు లోగా ధరఖాస్తులతో పాటు అవసరమగు కుల / అంగ వైకల్య ధృవీకరణ పత్రములు మరియు డిపాజిట్టుగా రూ.10,000/-లు కమీషనరు, రాజమండ్రి నగరపాలక సంస్థ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ దాఖలు చేసి లేదా నగదుగా చెల్లించి, పేరు రిజిష్టర్డు చేయించుకొనవలెను.

పూర్తి వివరములు నగరపాలక సంస్థ వెబ్‌సైట్ **www. rajahmundry corporation.org** నందు చూడవచ్చును.

సం/- క. మాణిక్యరాజ్,
కమిషనరు
నగరపాలక సంస్థ, రాజమండ్రి

// నకలు అనుమతితో //

14/6/10

డిప్యూటీ కమిషనరు,
నగరపాలక సంస్థ, రాజమండ్రి

నగరపాలక సంస్థ, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు
మండలి రెవిన్యూ అధికారి కార్యాలయపు నోటీసు బోర్డులకు
నకలు : ఎ1 మరియు షరాబులకు,
నకలు : కమిషనరు వారి సి.సి.కు జిల్లా ఎడిషన్ నందు
ఒక రోజు ప్రకటింపబోవు నిమిత్తము
నకలు : రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు 1, 2, 3, 5 లకు, ఆయా షాపింగు కాంప్లెక్సు లందు
బ్యానర్లు ఏర్పాటు చేయుటకు.
నకలు : ఫ్లోరు లీడర్లు మరియు సంబంధిత వార్డు సభ్యులకు, ఛాంబరు ఆఫ్ కామర్సు, రాజమండ్రివారికి
నకలు : కమీషనరు వారి బల్ల మీదకు
నకలు : హెచ్. డబ్ల్యు మేయరు వారి బల్ల మీదకు.

# నగరపాలక సంస్థ ఆధీనములో ఖాళీగా ఉన్న షాపుల వివరములు

| వ. నెం. | షాపింగు కాంప్లెక్సు పేరు | టెండరు-కమ్ వేలమునకు గల షాపుల నెంబర్లు | నెలసరి అద్దె షాపు 1కి రూ॥లు | చెల్లించ వలసిన ధరావత్తు రూ॥లు | దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ లేదా బ్యాంకు గ్యారెంటీ రూ॥లు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | జూంపేట మార్కెట్టు వద్ద షాపింగు కాంప్లెక్సులో ఎ. బ్లాకు రెండవ అంతస్థు షాపులు | 7 నుండి 14 | 1,120/- | 5,000/- | 25,000/- |
| 2. | జూంపేట మార్కెట్టు వద్ద షాపింగు కాంప్లెక్సులో బి.బ్లాకు మొదటి అంతస్తు | 1 నుండి 10 | 1.120/- | 5,000/- | 25,000/- |
| 3. | .మునికుట్ల అచ్యుత రామయ్య మార్కెట్టు నందలి షాపులు | 12, 13, 14, 17,18, 20 నుండి 24 | 840/- | 5,000/- | 25,000/- |
| 4. | స్టేడియం వద్ద షాపులు (ఎ-బ్లాకు)<br>(ఎ-బ్లాకు)<br>(ఇ-బ్లాకు) | 2<br>6<br>1 నుండి 20 | 1,840/-<br>2,140/-<br>470/- | 10,000/-<br>10,000/-<br>5,000/- | 25,000/-<br>25,000/-<br>15,000/- |
| 5. | అల్కట్‌తోట సాయిబాబా గుడి వద్ద | 3 | 500/- | 5,000/- | 15,000/- |
| 6. | జయరాం థియేటర్ రోడ్డులో (కొత్త షాపులు) | 1, 2, 3, 5, 6, 7 | 2,100/- | 10,000/- | 25,000/- |
| 7. | జయరాం థియేటర్ ఎదురుగా గల పాత షాపులు | 5, 6, 7, 8 | 1,500/- | 10,000/- | 25,000/- |
| 8. | వెటర్నరీ హాస్పిటల్ వద్ద పెట్టీషాపులు | 6, 10, 13 నుండి 20, 23 నుండి 27 | 400/- | 5,000/- | 15,000/- |
| 9. | శివజ్యోతి థియేటర్ వద్ద షాపులు | 1, 3 | 2,300/- | 10,000/- | 25,000/- |
| 10. | పెద్ద ఆంజనేయస్వామి గుడి ఎదురుగా షాపులు | 4, 6, 7, 8 | 1,300/- | 5,000/- | 25,000/- |
| 11. | కంబాల చెరువు వద్ద షాపులు | 1,6, 7, 9, 13, 16, 24, 39, 44 | 2,860/- | 10,000/- | 50,000/- |
| 12. | అల్కట్‌తోట పెట్టీ షాపులు బ్లాకు - 1 | 5, 8 | 367/- | 5,000/- | 15,000/- |
| 13. | అల్కట్‌తోట పెట్టీ షాపులు బ్లాకు - 2 | 1, 2, 8, 9, 10, 11 | 367/- | 5,000/- | 15,000/- |
| 14. | అల్కట్‌తోట పెద్ద షాపులు బ్లాకు - 1 | 18, 19, 20, 21, 22 23, 24, 28, 31, 32 33, 34. | 507/- | 5,000/- | 15,000/- |
| 15. | అల్కట్‌తోట పెద్ద షాపులు బ్లాకు - 2 | 13, 17, 24, 25, 26 29, 30, 31, 34. | 507/- | 5,000/- | 15,000/- |

7/6/2016

## నగరపాలక సంస్థ ఆధీనములో ఖాళీగా ఉన్న షెడ్యూలు కులము, షెడ్యూలు తెగలు మరియు వికలాంగులకు కేటాయించిన షాపుల వివరములు

| వ. నెం. | షాపింగు కాంప్లెక్సు పేరు | టెండరు-కమ్ వేలమునకు గల షాపుల నెంబర్లు | నెలసరి అద్దె షాపు 1కి రూ॥లు | చెల్లించవలసిన ధరావత్తు రూ॥లు | దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ లేదా బ్యాంకు గ్యారంటీ రూ॥లు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | జాంపేట మార్కెట్టు వద్ద షాపింగు కాంప్లెక్సు ఎ-బ్లాకు రెండవ అంతస్తు షాపులు | 16 (ఎస్.సి.) | 560/- | 10,000/- | - |
| | | 18 (ఎస్.టి.) | 560/- | 10,000/- | - |
| | బి-బ్లాకు మొదటి అంతస్తు షాపులు | 11, 12 (ఎస్.సి.) | 560/- | 10,000/- | - |
| | బి-బ్లాకు మొదటి అంతస్తు షాపులు | 13 (ఎస్.టి.) | 560/- | 10,000/- | - |
| 2. | టౌన్ హాలు ఎదురుగా షాపు | 2 (పి.హెచ్.) | 1260/- | 10,000/- | - |
| 3. | స్టేడియం వద్ద బ్లాకు - ఎ షాపు | 4 (ఎస్.టి.) | 1070/- | 10,000/- | - |

7/6/2010